25న వికాస కార్యాలయంలో జాబ్ మేళా

ప్రజాశక్తి-కాకినాడ

వికాస కార్యాలయంలో ఈ నెల 25న జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు వికాస పీడీ కెఎల్.రావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ జాబ్ మేళాలో ఇండస్ బ్యాంక్ లోన్ ఆఫీసర్, బజాజ్ కాపిటల్ ఫైనాన్షియల్ అడ్వయిజర్, అపర్ణ ఎంటర్ప్రైజెస్ లిమిటెడ్ ట్రైనీ ల్యాబ్ టెక్నీషియన్, నిట్ ఐసిఐసిఐ బ్యాంక్‌లో రిలేషన్ షిప్ మేనేజర్, డెక్కన్ కెమికల్స్ కంపెనీలో ట్రైనీ (ప్రొడక్షన్), సోలార్ యాక్టివ్ ఫార్మాసైన్సెస్ కంపెనీలో ప్రొడక్షన్ టెక్నీషియన్, అపోలో టైర్స్, డిక్సాన్, హ్యుండాయ్ మోబీస్ కంపెనీల్లో టెక్నీషియన్ ఉద్యోగాలకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తారన్నారు. అభ్యర్థులు ఈ నెల 25న కలెక్టరేట్‌లోని వికాస కార్యాలయం వద్ద ఉదయం 9 గంటలకు సర్టిఫికెట్స్ జెరాక్స్‌తో హాజరవ్వాలన్నారు. వివరాలకు 7799376333లో సంప్రదించాలన్నారు.

సిపిఎస్‌ను రద్దు చేయాల్సిందే

- జిపిఎస్ సరికాదంటున్న ఉద్యోగులు
- క్యాబినెట్ ఆమోదంపై వ్యతిరేకత
- ఉమ్మడి జిల్లాలో 30 వేల ఉద్యోగులు

ప్రజాశక్తి-కాకినాడ ప్రతినిధి

సిపిఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని ఉద్యోగులు పట్టుబడుతున్నా వైసిపి ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. మరోవైపు పాత పెన్షన్ విధానం తప్ప మరే ఇతర కొత్త మార్పులనూ తాము ఒప్పుకోమని స్పష్టం చేస్తున్నారు. తూర్పు గోదావరి, కాకినాడ, అంబేద్కర్ కోనసీమ జిల్లాల్లో సుమారు 18 వేల మంది సిపిఎస్ ఉద్యోగులున్నారు. సచివాలయం, ఆర్‌టిసి ఉద్యోగులను కూడా కలుపుకుంటే మొత్తంగా 30 వేల మంది ఉద్యోగులు సిపిఎస్ పరిధిలోకి వస్తారు. మూడు రోజుల క్రితం రాష్ట్ర మంత్రివర్గం సమావేశంలో సిపిఎస్ స్థానంలో గ్యారంటీ పెన్షన్ స్కీము (జిపిఎస్)ను అమలు చేస్తామని చెప్పింది. దీంతో సిపిఎస్ పరిధిలోని ఉద్యోగులంతా క్యాబినెట్ నిర్ణయాన్ని పూర్తిస్థాయిలో వ్యతిరేకిస్తున్నారు. సిపిఎస్ విధానంలో 10 శాతం ఉద్యోగి వాటా మరో 10 శాతం రాష్ట్ర ప్రభుత్వం వాటా కలిపి షేర్ మార్కెట్‌లో పెట్టగా వచ్చే లాభాన్ని పెన్షన్‌గా అందజేస్తారు. అయితే జిపిఎస్ విధానంలో మరీ దారుణం. కేవలం ఉద్యోగి వాటా మాత్రమే షేర్ మార్కెట్లో జమ చేస్తారు. ఉద్యోగి కట్టే దానిలో 50 శాతం మాత్రమే జిపిఎస్ విధానంలో పెన్షన్‌గా అందజేస్తామని చెప్పడంతో ఈ విధానాన్ని ఉద్యోగులంతా తీవ్ర స్థాయిలో వ్యతిరేకిస్తున్నారు. పాత పెన్షన్ స్కీమునే అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

సిపిఎస్‌ను రద్దు చేయాలని కాకినాడలో ధర్నా చేస్తున్న ఉద్యోగులు (ఫైల్ ఫోటో)

నష్టాలే ఎక్కువ

ఉద్యోగ విరమణ తర్వాత పాత పెన్షన్ ఉద్యోగికి నూరు శాతం లబ్ధి చేకూరితే, సిపిఎస్ ఉద్యోగికి పాతిక శాతం మాత్రమే లబ్ధి చేకూరుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీని ద్వారా నష్టాలే ఎక్కువగా ఉంటాయని చెబుతున్నారు. ఉద్యోగ విరమణ తర్వాత పిఆర్‌సిలు వర్తించవు. ఉద్యోగి ప్రతినెలా బేసిక్ పేతో సహా డిఎపై 10 శాతం సొమ్ము చెల్లించాలి. పిఎఫ్ ఆర్‌డిఎకు ఉద్యోగి ప్రతి సంవత్సరం నిర్వహణ ఛార్జీలు చెల్లించాలి. ఉద్యోగ విరమణ తర్వాత హెల్త్ కార్డులు వర్తించవు. షేర్ మార్కెట్ ఆధారిత పెన్షన్ ఇస్తారు. అది కూడా 70 సంవత్సరాల వరకే ఉంటుంది. ఉద్యోగ విరమణ అనంతరం తీసుకునే 60 శాతం సొమ్ముకు పన్ను చెల్లించాల్సి ఉంటుంది. మిగిలిన 40 శాతంతో ఆన్యూటీ ప్లాన్‌లు కొనాల్సి ఉంటుంది. పెన్షన్‌కు ఎటువంటి గ్యారంటీ ఉండదు. ఉద్యోగ విరమణ తర్వాత ఉద్యోగి మరణిస్తే వారి కుటుంబానికి దిక్కు ఉండదు. ఫ్యామిలీ పెన్షన్ వర్తించదు. ఉద్యోగం చేస్తూ మరణించిన సిపిఎస్ ఉద్యోగి కుటుంబానికి మాత్రమే ఫ్యామిలీ పెన్షన్ వర్తిస్తుంది. అప్పటివరకు సిపిఎస్ ఉద్యోగి కాంట్రిబ్యూషన్ మొత్తాన్ని ప్రభుత్వానికి జమ చేయాలి. రిటైర్మెంట్ తర్వాత కూడా ప్రభుత్వ పథకాలు వర్తించవు.

పాత పెన్షన్ వల్ల

పాత పెన్షన్ వల్ల సంవత్సరానికి రెండు డిఎలు, ఐదేళ్లకు ఒకసారి పిఆర్‌సితో పెన్షన్ పెంపు సౌలభ్యం ఉంటుంది. ఉద్యోగ విరమణ తరువాత కూడా హెల్త్ కార్డులు పని చేస్తాయి. ఉద్యోగులు పెన్షన్ నిర్వహణ ఛార్జీలు చెల్లించనక్కరలేదు. పెన్షన్ కోసం ఉద్యోగి ప్రతినెలా చందా చెల్లించనవసరం లేదు. ఉద్యోగ విరమణ అనంతరం ఉద్యోగి మరణించినా వారి కుటుంబానికి ప్రభుత్వం తోడుగా ఉంటుంది. జీవితాంతం పెన్షన్ సౌకర్యం ఉంటుంది. గ్రాట్యుటీ, ఫ్యామిలీ పెన్షన్ ఉంటుంది. ఫ్యామిలీ పెన్షన్ కోసం ఉద్యోగి ఒక్క రూపాయి కూడా చెల్లించనవసరం లేదు.

ఒపిఎస్ కోసం పోరాటం

మిగిలిన రాష్ట్రాల్లో మాదిరిగా పాత పెన్షన్ విధానాన్ని అమలు చేసే వరకు మా పోరాటం ఆగదు. ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లు అంతా దశలవారీగా ఆందోళనలు కొనసాగిస్తాం. ప్రభుత్వం ఎన్ని అణచివేత చర్యలకు దిగినా వెనక్కి తగ్గేది లేదు. ప్రభుత్వం ఇచ్చిన హామీను మాత్రమే అమలు చేయమని కోరుతున్నాం. నాలుగేళ్లు గడచినా సిపిఎస్ విధానం రద్దు అంశంపై కనీసం నోరు మెదపడం మానేసి ఇప్పుడు జిపిఎస్ అమలు చేస్తామని చెప్పడం విడ్డురంగా ఉంది.

– మొండి రవికుమార్,
రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఎపిసిపిఎస్‌యు.

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు

దళిత హక్కుల మహా ధర్నా పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - కాజులూరు

దళితుల హక్కుల సాధన కోసం ఈ నెల 29 విజయవాడలో చేపట్టిన దళిత రక్షణ మహాధర్నా పోస్టర్‌ను కుయ్యేరులో ఎపి వ్యవసాయ కార్మిక సంఘం, కెవిపిఎస్ జిల్లా నాయకులు టేకుమూడి ఈశ్వరరావు, కెఎస్.శ్రీనివాస్ శుక్రవారం ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ దళితుల ఆత్మగౌరవం, ఉపాధి సంక్షేమం దళిత పేటల అభివృద్ధి, సమానత్వం సామాజిక న్యాయం కోసం కెవిపిఎస్, వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఈ ధర్నా చేపట్టినట్టు చెప్పారు. మండలంలో వివిధ గ్రామాల్లో దళితులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకున్నట్టు చెప్పారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎస్‌సి, ఎస్‌టి సబ్ ప్లాన్ నిధులను పక్కదారు పట్టించడమే కాక ఎస్‌సి, ఎస్‌టి అత్యాచారాల నిరోధక చట్టాన్ని నీరుగారిస్తున్నాయన్నారు. బిజెపి మతోన్మాద శక్తులు మనువాద రాజ్యాంగం అమలుకు చేస్తున్న కుట్రలను తిప్పి కొట్టాలని, ప్రభుత్వ రంగాన్ని కాపాడి ప్రైవేట్ రంగంలో కూడా రిజర్వేషన్లు అమలు చేయాలని, కోనేరు రంగారావు సిఫార్సులను అమలు చేయాలని డిమాండ్లతో ఈ మహా ధర్నా చేపట్టినట్టు వారు తెలిపారు. ఈ పోస్టర్ ఆవిష్కరణలో బచ్చుల శర్మ, తాతపూడి రాంబాబు, తాతపూడి లాజరు, ఇజ్రాయిల్ పాల్గొన్నారు.

'జగనన్నకు చెబుదాం'కు 298 అర్జీలు

ప్రజాశక్తి-యు.కొత్తపల్లి

ప్రజా సమస్యలపై స్పందన కార్యక్రమం 'జగనన్నకు చెబుదాం' కొత్తపల్లి సురక్ష కల్యాణ మండపంలో శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాకినాడ కలెక్టర్ కృతికా శుక్లా పాల్గొనగా పలు సమస్యలపై 298 అర్జీలు వచ్చాయి. మద్యపాన వ్యతిరేక ప్రచార కమిటీ జిల్లా కన్వీనర్ ఎన్.సూర్యనారాయణ వినతిపత్రం ఇచ్చారు. జిల్లాలో మద్యం, సారా ఏరులై పారుతోందని, పట్టణాలు, గ్రామాల్లో బెల్ట్ షాపుల్లో మద్యం విచ్చలవిడిగా అమ్ముతున్నారని పేర్కొన్నారు. ఉప్పాడలో శ్మశాన వాటిక, మౌలిక సదుపాయాలు కల్పించాలని, నాగులాపల్లిలో ఇళ్ల పట్టాలకు స్థలాలు చూపించాలని, ఎండపల్లి చెరువులో పేదలకు ఇళ్ల పట్టాలు ఇవ్వాలని, బీచ్ రోడ్ కోతను అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని ఉప్పాడ సర్పంచ్ ఉమ్మడి మేరీ జాన్ పలువురు సర్పంచులు కోరారు. ఈ కార్యక్రమంలో కె.సింహాచలం, కరణం విశ్వనాథం, కాళ్ల నాగేశ్వరరావు పాల్గొన్నారు.

కలెక్టర్‌కు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

జిల్లాస్థాయి పోటీలకు ఎంపికలు

ప్రజాశక్తి -సామర్లకోట రూరల్

స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆఫ్ ఎపి ఆధ్వర్యంలో అండర్ 14, అండర్ 17 విద్యార్థినీ విద్యార్థులకు నిర్వహిస్తున్న క్రీడ పోటీల్లో భాగంగా శుక్రవారం నిర్వహించిన పోటీల్లో జెడ్‌పి పాఠశాలకు చెందిన విద్యార్థినులు జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారని హెచ్ఎం మీనా మాధురి తెలిపారు. ఈ సందర్భముగా వ్యాయామ ఉపాధ్యాయునిరాలు జి.శ్రీదేవిని, ప్రతిభ కనబర్చిన విద్యార్థినిలను హెచ్.ఎం అభినందించారు.

ఆదిత్య విద్యార్థులకు జి20 సదస్సుపై అవగాహన

ప్రజాశక్తి-కాకినాడ

స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాల కామర్స్ విభాగం ఆధ్వర్యంలో విద్యార్థులకు జి20 సదస్సుపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆదిత్య డిగ్రీ, పీజీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బిఇవిఎల్ నాయుడు తెలిపారు. ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో ఇటీవల ఢిల్లీలో జి20 సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుపై విద్యార్థులకు ఆదిత్య డిగ్రీ కళాశాల కామర్స్ విభాగం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎంఎస్ఎన్ పీజీ సెంటర్ అధ్యాపకుడు డాక్టర్ జోసెఫ్ స్టీఫెన్ మాట్లాడుతూ సదస్సులో తీసుకున్న నిర్ణయాలను విద్యార్థులకు వివరించారు. వైస్ ప్రిన్సిపల్ సత్యనారాయణ, క్యాంపస్ ఇన్‌ఛార్జి మూర్తి, కామర్స్ విభాగాధిపతి డాక్టర్ అలీ, అధ్యాపకులు నరసింహారావు, రమణి, రీతు పాల్గొన్నారు.

రొయ్యల కార్మికుల పొట్ట కొట్టొద్దు

ప్రజాశక్తి - తాళ్లరేవు

చిన్న తరహా రొయ్యల ప్రాసెసింగ్ యూనిట్లలో పని చేస్తున్న కార్మికుల పొట్ట కొట్టొద్దని, యూనిట్ల యజమానులు, కార్మికులు విజ్ఞప్తి చేశారు. కోరంగిలోని బొడ్డు సత్యనారాయణ ఆశ్రమంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వీరు మాట్లాడారు. మండలంలో ఉన్న రొయ్యల కంపెనీలపై జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేయడంతో పొల్యూషన్ బోర్డ్ అధికారులు చిన్న తరహా పరిశ్రమలను ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. దీనివల్ల మూడు రోజుల పాటు రొయ్యల ప్రాసెసింగ్ యూనిట్లు నిలుపుదల చేశామని బొడ్డు సత్యనారాయణ తెలిపారు. ఈ ఫిర్యాదుల వల్ల ఈ చిన్న తరహా యూనిట్లలో పనిచేసే తాళ్లరేవు, కాజులూరు, కాట్రేనికోన, ఐ.పోలవరం, యానాం, కాకినాడ ప్రాంతాలకు చెందిన సుమారు పదివేల మంది ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి కోల్పోతున్నారన్నారు. ఈ అంశంపై ఎంఎల్ఎ పొన్నాడ సతీష్ కుమార్ దృష్టికి తీసుకెళ్లగా జిల్లా కలెక్టర్‌ను కలిసి సమస్య వివరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బొడ్డు సత్యనారాయణ, అంకాడి అంజిబాబు, రేకాడి నరసింహమూర్తి, విత్తనాల కరిమలస్వామి సంగాడి రాజు, కొప్పాడి శ్రీను, దిలీప్, తాతాజీ, సంగాడి బేబీ, చెక్క నాగమణి, మల్లాడి సత్య, శ్రీకోటి కనకమహాలక్ష్మి, అంగాడి వాణి, అరదాడి దుర్గ, దోమ మాతంగి పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న సత్యనారాయణ

స్థలాల యాజమానులూ అప్రమత్తం..

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

నగరంలో ఖాళీగా ఉన్న స్థల యజమానులు అప్రమత్తంగా ఉండాలని, లేని పక్షంలో అవి కబ్జాకు గురయ్యే అవకాశాలు ఉన్నాయని పెద్ద శివాలయం మాజీ చైర్మన్ రాజనాల విజయ సారథి (కన్నా) హెచ్చరించారు. స్థానిక గొడారిగుంట మూడు గుళ్ల సెంటర్ ప్రాంతంలో ఈ సందర్భంగా ఆయన తనకు చెందిన స్థలం వద్ద విలేకరులతో మాట్లాడారు. తనతో పాటు కొందరికి సుమారు 4.40 ఎకరాల స్థలం ఉందని దానిపై కబ్జాదారుల కన్ను పడిందన్నారు. అప్పటినుంచి తనను పలు రకాలుగా ఇబ్బందులకు గురి చేస్తున్నారని, ఈ కబ్జాకోరులకు కాకినాడ నగరపాలకకు చెందిన ప్రణాళిక శాఖ అధికారులు సహకరిస్తున్నారని చెప్పారు. తనకు చెందిన స్థలంలో రక్షణ నిమిత్తం గోడ నిర్మించుకుంటే నగర ప్రణాళిక అధికారులు సామాగ్రిని ధ్వంసం చేశారని చెప్పారు. కోర్టు కేసులో ఉన్నా ఎందుకు మీరు వచ్చారంటూ అడిగితే పొంతన లేని సమాధానాలను చెప్పారన్నారు.

మాట్లాడుతున్న విజయసారథి

అక్రమ నిర్మాణాలపై అధికారుల కొరడా

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

కాకినాడ కార్పొరేషన్ టౌన్ ప్లానింగ్ అధికారులు జూలు విదల్చారు. నోటీసులు ఇవ్వకుండా పనులు చేసుకుంటున్న వాటిని, సిబిసిఎన్‌సిలో పనులు నిలిపివేయాలని చెప్పినా వినకుండా చేపడుతున్న నిర్మాణాలను కూల్చి వేశారు. టౌన్ ప్లానింగ్ డిసిపి హరిదాసు, ఎసిపి నాగశాస్త్రులు వీటిని పర్యవేక్షించారు. సిబిసిఎన్‌లో 5000 గజాల స్థలంలో చేపట్టిన అక్రమ కట్టడాలను సుమారు 30 మంది సిబ్బందితో శుక్రవారం తొలగించారు. ఇదివరకే ఒకసారి నిర్మాణాలు ఆపామని, కానీ చెప్పిన వినకుండా పనులు చేస్తున్నారని తెలుసుకొని పనులు ఆపివేయించి, సామాగ్రి కార్పొరేషన్ కార్యాలయం తరలిస్తామని డిసిపి హరిదాసు తెలిపారు.

'వారెవా జతగాళ్లు' బృందానికి అభినందన

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

పెద్దాపురం యువకులందరూ తీసిన వారేవా జతగాళ్లు చిత్రం రాష్ట్ర వ్యాప్తంగా విడుదల చేయడం అభినందనీయని హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ దవులూరి దొరబాబు పేర్కొన్నారు. శుక్రవారం సామర్లకోట జయలక్ష్మి థియేటర్‌లో వారెవ్వా జాతగాళ్లు చిత్రం ప్రీమియర్ షోకు దొరబాబు వచ్చి చిత్ర బృందంతో కలిసి చిత్రాన్ని వీక్షించారు. పెద్దాపురం మహారాణి కాలేజీ పూర్వ విద్యార్థి సత్యనారాయణ దర్శకత్వంలో చిత్రం అద్భుతంగా తీశారన్నారు. ఈ కార్యక్రమంలో గంగిరెడ్డి కృష్ణమూర్తి, మున్సిపల్ వైస్ చైర్మన్ ఊబా జాన్ మోజెస్, వైసీపీ కౌన్సిలర్‌లు, నాయకులు పాల్గొన్నారు.

ఫార్మకో విజిలెన్స్ అవగాహన ర్యాలీ

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

మందుల వాడకం ద్వారా కలిగే దుష్ప్రభావాలపై ఫార్మకో విజిలెన్స్ ఆధ్వర్యంలో శుక్రవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. శుక్రవారం రంగరాయ మెడికల్ కాలేజ్ ఫార్మకో విజిలెన్స్ విభాగం వైద్యులు ఈ ర్యాలీలో పాల్గొని మందుల వాడకం ద్వారా కలిగే దుష్ప్రభావాలపై ప్రజల్లో అవగాహన కలిగించారు. మందులు వాడకం ద్వారా సంభవించే సైడ్ ఎఫెక్ట్స్ ను అశ్రద్ధ చేయడం గాని నిర్లక్ష్యం వహించడం కానీ చేస్తే అది ప్రాణాంతకంగా మారే ప్రమాదం ఉందని వారు పేర్కొన్నారు. రియాక్షన్ గాని దుష్ప్రభావం సంభవిస్తే 1800 1803024 టోల్ ఫ్రీ నెంబర్‌కు తెలియ జేయాలని కోరారు. డాక్టర్ పి.దుర్గా దేవి, డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ వీరయ్య, డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ శ్రీ లక్ష్మి, డాక్టర్ అనూష, నర్సింగ్ విద్యార్థులు పాల్గొన్నారు.

అంకితభావంతో విధులు నిర్వహించాలి

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

ప్రమోషన్ పొందిన రైల్వే ఉద్యోగులు మరింత శ్రద్ధ అంకితభావంతో విధులు నిర్వహించాలని సామర్లకోట రైల్వే స్టేషన్ మేనేజర్ ఎం.రమేష్ చెప్పారు. సామర్లకోట రైల్వే పాయింట్స్ మాన్‌లుగా పనిచేస్తూ గూడ్స్ ట్రైన్ మేనేజర్‌లుగా పదోన్నతులు పొందిన ఆరుగురు ఉద్యోగులు శంకర్, సతీష్‌కుమార్ విజయకుమార్, నిరంజన్ కుమార్, సూరిబాబు, అప్పారావులకు శుక్రవారం రైల్వే స్టేషన్‌లో ఘనంగా వీడ్కోలు సత్కారం నిర్వహించారు. ఆరుగురిలో అయిదుగురు కాకినాడ రైల్వే స్టేషన్‌కు, ఒకరిని కాకినాడకు బదిలీ చేసినట్లు మేనేజర్ రమేష్ చెప్పారు. ఈ సందర్భంగా ఆరుగురు ఉద్యోగులను ఘనంగా పూలమాలలు, దుశ్శాలువాలతో సత్కరించి అభినందించి వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పలు విభాగాలు రైల్వే ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఉద్యోగులకు వీడ్కోలు పలుకుతున్న మేనేజర్ రమేష్

కార్టూ'నిజం'



అస్సాం సిఎం భార్యకు అడ్డగోలుగా రూ.10 కోట్ల లబ్ధి

మందులు అందజేస్తున్న వైద్యులు, సిబ్బంది

పశు వైద్య శిబిరంలో మందులు పంపిణీ

ప్రజాశక్తి-గొల్లప్రోలు (పిఠాపురం)

జిల్లా పశుసంవర్ధక శాఖ, రిలయన్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గొల్లప్రోలు మండలం చేబ్రోలులో ఉచిత పశువైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గొల్లప్రోలు ఎడి డాక్టర్ ఎం.శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈ వర్షాకాల సీజన్‌లో పశువులు వ్యాధులకు లోనయ్యే అవకాశం ఉందన్నారు. పశువులకు కాలానుగుణంగా దొమ్మ గాలి కుంటు వ్యాధి టీకాలు వేయించుకోవాలని తెలియజేశారు. ఈ శిబిరంలో 35 మంది రైతులకు సంబంధించి 135 పశువులకు 60 మేకలు, కోళ్లకుకు వివిధ రకాల వైద్య పరీక్షలు చేసినట్టు తెలిపారు. రిలయన్స్ ఫౌండేషన్ ప్రోగ్రాం మేనేజర్ నాగేశ్వరావు, పశు వైద్యాధికారులు డాక్టర్ హిమజ, ప్రశాంత్, ఉప సర్పంచ్ ఓరుగంటి చక్రధరరావు, అజయ్, అఖిల్, నాగేశ్వరరావు, ఆంజనేయులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో ప్రమాదంలో ప్రజాస్వామ్యం

రాష్ట్రంలో ప్రజాస్వామ్య ప్రమాదంలో పడిందని పలువురు టిడిపి నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. శుక్రవారం పలుచోట్ల పార్టీ ఆధ్వర్యాన నిరసన దీక్షలు చేపట్టారు.

ప్రజాశక్తి-యంత్రాంగం

కాకినాడ రూరల్ రాష్ట్రంలో అన్ని రంగాల్లోనూ వైసిపి ప్రభుత్వం ఘోరంగా విఫలం చెందిందని టిడిపి సీనియర్ నేత చిక్కాల రామచంద్రరావు దుయ్యబట్టారు. చీడిగలో నులుకుర్తి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించిన దీక్షా శిబిరంలో ఆయన మాట్లాడారు. ఈ దీక్షలో పెంకే శ్రీనివాస్ బాబా, పేరాబత్తుల రాజశేఖర్, నున్న దొరబాబు, డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు, రామదేవు సీతయ్య దొర, వాసిరెడ్డి ఏసుదాసు, గదుల సాయిబాబు, పితాని అప్పన్న, కాకరపల్లి చలపతి, యజ్జల బాబ్జి, కంచుమర్తి లావణ్య, ముమ్మిడివరపు సుబ్రహ్మణ్యం, ముగ్గళ్ల బాబురావు, కొండా వినాయక్, దుర్గ భవాని, వెంకటలక్ష్మి, కొజ్జరపు ఉమా, రెడ్డి సుజాత పాల్గొన్నారు. వలస పాకలలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి పిల్లి సత్య నారాయణ మూర్తి, మాజీ ఎంఎల్ఎ పిల్లి అనంత లక్ష్మి నిరసన దీక్షలో పాల్గొన్నారు. అనంతరం 500 మందితో భారీ స్థాయిలో ర్యాలీ నిర్వహించారు. **తుని** గొల్ల అప్పారావు సెంటర్‌లో అంబేద్కర్, ఎన్‌టిఆర్ విగ్రహాలకు పూలమాలలు వేశారు. చంద్రబాబు బాబుతో నేను కరపత్రాలను ప్రజలకు పంచారు. టిడిపి తుని ఇన్‌ఛార్జి యనమల దివ్య, యనమల కృష్ణుడు, దిబ్బ శ్రీను, లంక సునీల్, తాటిక సురేష్, పెనుపోతల నూకరాజు, పిల్లి బాబ్జి, బోడపాటి సత్యనారాయణ, పోల్నాటి శేషగిరిరావు పాల్గొన్నారు. **పెద్దాపురం** కట్టమూరులో చేపట్టిన దీక్షల్లో కాకినాడ రామారావు, ఎలిశెట్టి నాని, నిమ్మకాయల రంగనాగ్, పాలకుర్తి శ్రీనుబాబు, మేడిది శ్రీనివాస్, పచ్చిపాల సతీష్, నూనె రామారావు, అడపా గంగాధర్, గుత్తుల సూర్యవతి, ఉమామహేశ్వరి పాల్గొన్నారు.

కాకినాడ రూరల్‌లో..

తునిలో..

పెద్దాపురంలో..

ఘనంగా పోషకాహార మాసోత్సవాలు

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్, పెద్దాపురం

గర్భవతులు, బాలింతలు, తల్లులు మంచి పోషకాలు కలిగిన ఆహారం తీసుకోవడ వల్ల ఆరోగ్యంగా ఉంటారని పలువురు అన్నారు. సామర్లకోట పట్టణ, మండలంలోని పనసపాడు, అచ్చంపేట గ్రామాల్లో శుక్రవారం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పోషకాహార మాసోత్సవాల నిర్వహించారు. ఈ సందర్భంగా పోషకాహారం ప్రదర్శనలు చేపట్టి వాటి వల్ల కలిగే లబ్దిని వివరించారు. ఈ కార్యక్రమాల్లో వైస్ ఎంపిపి ములసా శ్రీను, బి.బుజ్జి, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ వీరలక్ష్మి, సిహెచ్‌ఒ రుద్ర సురేష్, అమర్నాథరెడ్డి పాల్గొన్నారు. పెద్దాపురం జెఎన్ మున్సిపల్ హైస్కూల్లో సిడిపిఒ జి.ఉష, హెచ్ఎం కె.శ్రీదేవి, జ్యోతి, సిహెచ్ వెంకటలక్ష్మి, పద్మావతి, మాధవీదేవి, స్నేహలత, స్వరూప, ఉమ, ఈశ్వరి, ఇందిర, మంగ పాల్గొన్నారు.

మెటీరియల్ అందజేస్తున్న వాలంటీర్లు

స్టడీ మెటీరియల్ పంపిణీ

పిఠాపురం : జాతీయస్థాయిలో నిర్వహించే నేషనల్ మీన్స్ మెరిట్ స్కాలర్‌షిప్‌నకు సిద్ధమవుతున్న ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు సంకురాత్రి ఫౌండేషన్ అనుబంధ సంస్థ యూత్ ఫర్ సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచితంగా స్టడీ మెటీరియల్ అందజేశారు. ఈ సందర్భంగా యూత్ వాలంటీర్ శివ మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలలో ఎనిమిదో తరగతి విద్యార్థులకు నిర్వహించే జాతీయస్థాయి ఉపకార వేతన పోటీ పరీక్షకు తర్ఫీదు అందించేందుకు స్టడీ మెటీరియల్ అందజేసామన్నారు. హెచ్ఎం రమేష్, ఉపాధ్యాయులు హరి, లోవకుమార్, సువర్ణం మణికంఠ పాల్గొన్నారు.

అవయవ దానంతో ప్రాణదానం

ప్రజాశక్తి - తాళ్లరేవు

ప్రతి ఒక్కరూ అవయవ దానం చేసి ప్రాణదాతలు అవ్వాలని కోరంగి ఫార్మసీ కళాశాల విద్యార్థులు అన్నారు. కోరింగ కాలేజీ అఫ్ ఫార్మసీ విద్యార్థులు సీజనల్ వ్యాధులు, అవయవదానంపై శుక్రవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ప్రిన్సిపల్ డాక్టర్ సువర్ణ జ్యోతి మాట్లాడారు. అవయవ దానం ప్రాంధాన్యతను వివరించారు. అనంతరం పోలీస్ స్టేషన్ వద్ద విద్యార్థులు మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ కనకరాజు, డైరెక్టర్ కలికిమూర్తి, అమృత ఎమర్జెన్సీ హాస్పిటల్ వైద్యులు కిరణ్, అధ్యాపకులు డాక్టర్ గోవింద్ కమల, కళాశాల ఎఒ మాల సిబ్బంది పాల్గొన్నారు.

కోరంగి ఫార్మసీ విద్యార్థుల మానవహారం

నేరాలు ఘోరాలు

హత్య కేసులో మరో ముగ్గురు అరెస్ట్

ప్రజాశక్తి-అమలాపురం

ఈదరపల్లిలో ఈ నెల1న జరిగిన పోలిశెట్టి రామకష్ణ కిషోర్ హత్యకు సంబంధించి పోలీసులు మరో ముగ్గురు నిందితులను అరెస్ట్‌చేశారు. వివరాలను అమలాపురం డిఎస్‌పి వెల్లడించారు. ఈదరపల్లిలో ఈనెల1న అదే గ్రామానికి చెందిన పోలిశెట్టి రామకష్ణ కిషోర్ ను వ్యక్తిని కొందరు వ్యక్తులు హత్య చేసి అతనితో పాటు ఉన్న అడపా సాయిని తీవ్రంగా గాయపరిచి పారిపోయిన విషయం తెలిసిందే. ఈ కేసుకు సంబంధించి ముగ్గురు నిందితులను గురువారం సాయంత్రం అరెస్ట్ చేశామని అమలాపురం డిఎస్‌పి అంబికా ప్రసాద్ తెలిపారు. కొంకాపల్లికి చెందిన ఇండుగుల ఆనంద్ కుమార్, అల్లవరం మండలం గూడాల గ్రామానికి చెందిన మేడిద వెంకట రామకష్ణ దొరబాబు, నూకల వెంకటేష్‌లను అరెస్ట్‌చేశామన్నారు. వీరి వద్ద నుంచి మోటార్ సైకిల్ ఒకటి స్వాదీనం చేసుకున్నామన్నారు.దీంతో ఇప్పటివరకు ఈ కేసులో 16 మందిని అరెస్టు చేశామని డిఎస్‌పి తెలిపారు. ఈ కేసులో ఇంకా కొంతమంది నిందితులను అరెస్ట్ చేయవలసి ఉందన్నారు.

మహిళ అదృశ్యంపై కేసు

ప్రజాశక్తి-మండపేట

మహిళ అదృశ్యంపై పట్టణ పోలీస్ స్టేషన్లో శుక్రవారం కేసు నమోదైంది. స్థానిక గొల్లపుంత కాలనీకి చెందిన తోట జయమ్మ ఈ నెల 21న ఉదయం ఆమె భర్త చెల్లితో వాలంటీర్ వద్దకు వెళ్లి వస్తానని చెప్పి తిరిగి రాలేదు. చుట్టు ప్రక్కల బంధువులు తెలిసినవారి ఇళ్ల వద్ద గాలించినా ఆచూకీ లభ్యం కాకపోవడంతో భర్త యోహాను పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. పట్టణ ఎస్‌ఐ కోన అప్పారావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

పోలీసులు స్వాధీనం చేసుకున్న గంజాయి

65 కేజీల గంజాయి స్వాధీనం

ప్రజాశక్తి-జగ్గంపేట రూరల్

రామవరం జాతీయ రహదారిపై అక్రమంగా ఆటోలలో రవాణా చేస్తున్న గంజాయిని జగ్గంపేట పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. జగ్గంపేట ఎస్‌ఐ నాగార్జున రాజు తెలిపిన వివరాలు ప్రకారం.. శుక్రవారం సాయంత్రం పాడేరు అటవి ప్రాంతం నుంచి గంజాయిని తరలిస్తున్నట్లు తమకు వచ్చిన సమాచారం మేరకు రామవరం గ్రామ జాతీయ రహదారిపై వాహనాల తనిఖీల్లో అనుమానంగా ఉన్న రెండు ఆటోలను పరిశీలించారు. అందులో 65 కేజీల గంజాయి ఆటోలో తరలిస్తున్నట్లు తెలిసిందన్నారు. ఈ ఘటనలో 8 మందిని అరెస్ట్ చేశారు. నిందితులను, స్వాధీనం చేసుకున్న రెండు ఆటోలను నేడు కోర్టులో హాజరుపరచనున్నట్లు సిఐ సూర్య అప్పారావు, ఎస్‌ఐ నాగార్జున రాజు లు తెలిపారు.

పోక్సో కేసులో నిందితునికి జైలు

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

పోక్సో కేసులో నిందితునికి పదేళ్ల జైలు, జరిమానా విధిస్తూ పోక్సో స్పెషల్ కోర్ట్ జడ్జి ఎల్.వెంకటేశ్వర రావు శుక్రవారం తీర్పు ఇచ్చారు. 2017జూన్ 1న కొంతమూరు, సంతోష్ నగర్‌కు చెందిన సుంకర రామకృష్ణ అర్ధరాత్రి సమయంలో 11 సంవత్సరాల కూతురుపై లైంగిక దాడికి యత్నించాడు. ఈ ఘటనపై బాధితరాలు అమ్మమ్మకి తెలియజేసి రాజానగరం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ ఘటనపై అప్పటి డిఎస్‌పి (ఈస్ట్ జోన్) కె.రమేష్ బాబు సమగ్ర దర్యాప్తు చేసి ఛార్జ్ షీట్ దాఖలు చేశారు. జిల్లా పోక్సో కోర్ట్ స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ పితాని శ్రీనివాసరావు ప్రాసిక్యూషన్ తరపున వాదనలు వినిపించారు. పోక్సో స్పెషల్ కోర్ట్ జడ్జి కేసు విచారణ అనంతరం నిందితునిపై నేరం రుజువు అయినందున పై విధంగా జైలు శిక్ష, జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించారు.

ఏలేశ్వరం ఇన్‌ఛార్జి కమిషనర్‌గా శ్రీనివాస్

ప్రజాశక్తి-ఏలేశ్వరం

ఏలేశ్వరం నగర పంచాయతీ ఇన్‌ఛార్జి కమిషనర్‌గా ప్రస్తుత మేనేజర్ కె.శ్రీనివాసరావును నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుత కమిషనర్ కెఎ.కొండలరావు యలమంచిలి మున్సిపల్ కమిషనర్‌గా బదిలీపై వెళ్లారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రజలు, ప్రజాప్రతినిధులు సహకారంతో నగర పంచాయతీ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ఆయనను చైర్‌పర్సన్ అలమండ సత్యవతి, వైస్ చైర్ పర్సన్‌లు శిడగం త్రివేణి, మసిరపు బుజ్జి, వైసిపి జిల్లా కార్యదర్శి అలమండ చలమయ్య, శిడగం వెంకటేశ్వరరావు అభినందించారు.

బాధితులకు ఆర్థిక సాయం

ప్రజాశక్తి-అమలాపురం

వికలాంగుల విభాగం రాష్ట్ర అధ్యక్షులు కిరణ్ రాజు పుట్టినరోజు వేడుకలు డాక్టర్ బిఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా వికలాంగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. వికలాంగుల సంక్షేమ సంఘం జిల్లా గౌరవాధ్యక్షులు ఒంటెద్దు వెంకన్న నాయుడు ఆధ్వర్యంలో పినిపే విశ్వరూప్ ఫాలోవర్స్ కువైట్ ఎన్నారై గ్రూప్ అధినేత మోకా సువర్ణ రాజు ఆర్థిక సాయంతో అనారోగ్యంతో బాధపడుతున్న మహిళకు రూ.5వేల నగదు అందజేశారు. అమలాపురం తోట్లపాలెంకు చెందిన కొల్లు కనకదుర్గ అనారోగ్యంతో బాధపడుతోందన్న విషయం తెలుసుకున్న కోనసీమ వికలాంగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు నాగవరపు పరశు రాముడు ఆధ్వర్యంలో మందులు, 5వేల నగదు అందజేశారు. ఈ కార్యక్రమంలో సాధనాల విగ్నేశ్వర రావు, బొంతు శ్రీనివాస్ పాల్గొన్నారు.

26న ఎస్ఎఫ్ఐ చలో కలెక్టరేట్

ప్రజాశక్తి-కాకినాడ

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు

ప్రభుత్వ విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఈ నెల 26న చేపట్టిన చలో కలెక్టరేట్‌ను జయప్రదం చేయాలని కోరుతూ శుక్రవారం బాలాజీ చెరువు సెంటర్‌లోని పిఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల వద్ద పోస్టర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పి.వరహాలు, ఎం.గంగాసూరిబాబు మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అధికారంలోకి రాకముందు ప్రభుత్వ విద్యారంగ అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చి నేడు ప్రభుత్వ విద్యారంగాన్ని గాలికి వదిలేశాయన్నారు. దేశంలో కేంద్ర ప్రభుత్వం నూతన జాతీయ విద్యా విధానం తీసుకువచ్చి విద్యను మొత్తం కార్పరేటీకరణ, కేంద్రీకరణ, కాషాయీకరణ చేస్తోందని విమర్శించారు. దేశంలో ఏ రాష్ట్రంలోనూ అమలు చేయని నూతన జాతీయ విద్యా విధానాన్ని మన రాష్ట్రంలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయడం దుర్మార్గమన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు శ్రీకాంత్, సిద్ధు, లోవరాజు, వెంకటేష్, గోపాల్, సాయిత్, సంజయ్, చిన్ని, పవన్ తదితరులు పాల్గొన్నారు.

పొరపాటు వ్యాఖ్యలపై సతీష్ విచారం

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

ఇటీవల ఒక పత్రికా సమావేశంలో నిషేధిత పదాలను పొరబాటున మాట్లాడినందుకు చింతిస్తున్నానని, మరల ఇటువంటి పొరబాట్లు జరుగకుండా జాగ్రత్తగా వ్యవహరిస్తానని జనసేన నాయకులు దేగల సతీష్ విచారం వ్యక్తం చేశారు. స్థానిక ఆర్ అండ్ బి అతిథి గృహంలో ధన్వంతరి నాయీ బ్రాహ్మణ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సుందరపల్లి గోపాలకృష్ణ సమక్షంలో ఆయన మాట్లాడుతూ ప్రజాజీవితంలో ఉన్న తనకు అన్ని సామాజిక వర్గాలూ సమానమేనని,. జరిగిన పొరబాటుకు చింతిస్తున్నానని ఆయా సామాజిక వర్గానికి చెందిన నాయకులు, ప్రజలకు మన్ణపూర్వక క్షమాపణలు తెలుపుతున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో బడే కృష్ణ, పొన్నాడ సత్యనారాయణ, అట్ల సత్యనారాయణ, కొమ్మన తాతారావు, కోట ఉమా అచ్యుత రమణ, రామవరపు శ్రీనివాస్ పాల్గొన్నారు.

సత్యవతి, రాజు మృతి టిడిపికి తీరని లోటు

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

నివాళులర్పిస్తున్న టిడిపి నాయకులు

టిడిపి నగర మహిళా అధ్యక్షురాలు చిక్కాల సత్యవతి, 10వ డివిజన్ కమిటీ సభ్యులు తిక్కాడ రాజు మృతి పార్టీకి తీరని లోటని మాజీ ఎంఎల్ఎ వనమాడి కొండబాబు అన్నారు. పార్టీ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన సంతాప సభలో వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కొండబాబు మాట్లాడుతూ చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా చేపట్టిన రిలే దీక్షలో చిక్కాల సత్యవతి మృతి చెందారని, సముద్రంలో వేటకు వెళ్లి ప్రమాదవశాత్తు జారిపడి తిక్కాడ రాజు మృతి చెందడం చాలా బాధాకరమన్నారు. ఈ కార్యక్రమంలో మల్లిపూడి వీరు, తుమ్మల రమేష్, అంబటి చిన్నా, పలివెల రవి, కొల్లాబత్తుల అప్పారావు, బంగారు సత్యనారాయణ, ఒమ్మి బాలాజీ, గుజ్జు బాబు, చింతా పేర్రాజు, పంతాడి రాజు, గదుల సాయిబాబా పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు

ప్రజాశక్తి - పెద్దాపురం

మండల పరిధిలో శుక్రవారం పలు అభివృద్ధి పనులకు హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ దవులూరి దొరబాబు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. వడ్లమూరులో రూ.20 లక్షలతో నిర్మించిన సిమెంట్ రోడ్లకు, రూ.22 లక్షలతో నిర్మించిన రైతు భరోసా కేంద్రానికి ఆయన ప్రారంభోత్సవం చేశారు. రూ.39 లక్షలతో ఇంటింటికీ కుళాయి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పిటిసి గవరసాన సూరిబాబు, ఎంపిపి పెంకే వెంకటలక్ష్మి, వైస్ ఎంపిపి కంటే ప్రభావతి, మిరియాల రాజా, వైసిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కంటే వీర రాఘవరావు, ఇనుకొండ వీర విష్ణు చక్రం పాల్గొన్నారు.

క్రీడలకు ఎంపికైన క్రీడాకారులు

ముగిసిన నియోజకవర్గస్థాయి క్రీడలు

ప్రజాశక్తి - పెద్దాపురం

నియోజకవర్గ పరిధిలోని పాఠశాలల బాలికలకు నిర్వహించిన క్రీడా పోటీలు శుక్రవారం ముగిశాయి. స్థానిక మహారాణి కళాశాల గ్రౌండ్‌లో నిర్వహించిన ఈ పోటీల ముగింపు సభలో పెద్దాపురం ఎంఇఒలు శర్మ, శివరామకృష్ణ చౌదరి, ఎంఇఒలు శివరామకృష్ణ, పుల్లయ్య మాట్లాడుతూ బాలురకు గురువారం, బాలికలకు శుక్రవారం ఈ పోటీలు నిర్వహించామన్నారు. ఈ పోటీలను యార్లగడ్డ బంగార్రాజు ఆధ్వర్యంలో, కన్వీనర్ వరసదనం, ఉమా మహేశ్వరరావు, వెంకటేష్, విశ్వేశ్వరరావు, సుబ్రహ్మణ్యం, ఇబ్రహీం, వీరబాబు, శ్రీనివాస్, సునయినా, జయలక్ష్మి, అరుణ, రవి, లక్ష్మి, శేఖర్ తదితరులు పర్యవేక్షించారన్నారు.

మృతుల కుటుంబాలకు నిత్యావసరాలు అందజేత

ప్రజాశక్తి-రామచంద్రపురం

పోలిశెట్టి లక్ష్మీ సుబ్బారావు మెమోరియల్ ఛారిటబుల్ ఫౌండేషన్ ద్వారా డొక్కా సీతమ్మ ఆసరా పథకం తరపున నియోజకవర్గంలో ఎనిమిది మంది మృతుల కుటుంబాలకి శుక్రవారం నిత్యావసర సరుకులను అందజేశారు. అన్నయ్యపేటకు చెందిన కుర్మాదేవి, పాతకోటకు చెందిన జనిపెల్ల పెద్దవెంకటరావు, గుమ్మడి అనసూయ, ఎండగండి గ్రామస్తులు పలివెల మంగయమ్మ, పండు సుబ్బారావు, లూకా శేష, సత్యవాడకు చెందిన కాంద్రకోట మోహన్, దంగేరు గ్రామానికి చెందిన వడ్డే గోవిందలు ఇటీవల మరణించారు వారి కుటుంబ సభ్యులను ట్రస్ట్ చైర్మన్ పోలిశెట్టి చంద్రశేఖర్, అన్నయ్య పోలిశెట్టి శ్రీనివాస్ పరామర్శించి వారికి నిత్యావసర సరుకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణలో ఎస్‌పిఎఫ్ కీలకం

ప్రజాశక్తి-రాజోలు

కమాండెంట్‌ను సత్కరిస్తున్న సిబ్బంది

ప్రభుత్వ ఆస్తులు, ముఖ్యమైన వ్యక్తుల రక్షణలో ఎపి ప్రత్యేక రక్షణ దళం కీలక భూమిక పోషిస్తోందని ఎస్‌పిఎఫ్ రాజమహేంద్రవరం కమాండెంట్ డాక్టర్ కొండా నరసింహారావు అన్నారు. శుక్రవారం రాజోలు మండలం పొదలాడ శుభమ్ గ్రాండ్ నందు నిర్వహించిన దర్బార్‌కు ముఖ్య అతిథిగా విచ్చేశారు. తొలుత అయన పోలీసు గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం జరిగిన దర్బార్ లో అయన మాట్లాడుతూ కోనసీమ ప్రాంతంలో ఉన్న ఒఎన్‌జిసి బావుల వద్ద గస్తీ నిర్వహిస్తూ ఎటువంటి ప్రమాదాలు, విధ్వంసాలు, దొంగతనాలు జరగకుండా, మొబైల్ పెట్రోలింగ్ చేస్తూ నిరంతరం సాయుధ దళాలతో ఎస్.పి.ఎఫ్ పహారా నిర్వహిస్తోందన్నారు. అనంతరం సిబ్బంది విధివిధానాలు, కర్తవ్యాలపై అవగాహన కల్పించారు. అసిస్టెంట్ కమాండెంట్ ఒ.కృష్ణయ్య, ఇన్‌స్పెక్టర్ ఎన్.సత్యనారాయణ పాల్గొన్నారు.

గ్రామపంచాయతి కార్యాలయం, మామిడికుదురు

మామిడికుదురు మండలం, డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా

ఆ.క. నెం.3/2023 **టెండరు ప్రకటన** తేది:21-09-2023

డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, మామిడికుదురు మండలం, మామిడికుదురు గ్రామపంచాయతీ నందు ఈ క్రింది షెడ్యూలు దాఖలా పనులు చేయుటకు వ్యక్తి సేవలు అవసరమై ఉన్నందున సీలు వేసిన టెండర్లు ఈక్రింది సంతకం చేసిన వారికి ది. 21-09-2023 నుండి ది. 25-09-2023 తేది సోమవారం మధ్యాహ్నం గం॥ 2.00 ల వరకు గ్రామపంచాయతీ కార్యాలయం నందు సమర్పించవలెను. అదేరోజు గం॥ 3.00 లకు టెండర్లుదారుల సమక్షములో టెండర్లు తెరువబడును. టెండర్లుకు షెడ్యూలులో చూపిన విధముగా రుసుములు చెల్లించి టెండర్లు వేయవలెను.

వ.నెం.	వివరములు	ధరావత్తు
1	ది. 01-10-2023 నుండి 30-09-2025 వరకు వ్యక్తి సేవలు వినియోగమునకు గ్రామపంచాయతి నిర్దేశించిన పనులు చేయుటకు	రూ. 500/-

నోట్: 1. గ్రామపంచాయతీ నిధులు నిల్వలను బట్టి చెల్లింపు చేయబడును.
2. టెండరుదారు సర్పంచ్ / గ్రామ కార్యదర్శి వారి ఆదేశముల ప్రకారం పని చేయవలెను.
3. టెండర్లు ఆమోదించుటకు, తిరస్కరించుటకు గ్రామపంచాయతి యొక్క నిర్ణయంపై ఆధారపడి యుండును.
4. విద్యార్హత ఏదైనా డిగ్రీ పొంది ఉండవలెను.

సం/- గౌస్ మొహిద్దీన్
సర్పంచ్
గ్రామపంచాయతి, మామిడికుదురు

సం/- పి.వి.ఎస్.వి.ప్రసాద్
పంచాయతి కార్యదర్శి
గ్రామపంచాయతి, మామిడికుదురు

ఫిజికల్ ఎడ్యుకేషన్‌లో మార్పులు

కాకినాడ : ఫిజికల్ ఎడ్యుకేషన్‌లో వినూత్న మార్పులు తీసుకొస్తున్నామని జెఎన్‌టియుకె విసి జివిఆర్ ప్రసాద్ రాజు తెలిపారు. శుక్రవారం సెనేట్ హాల్లో యూనివర్శిటీ స్పోర్ట్స్ కౌన్సిల్ ఆధ్వర్యంలో 15వ అనుబంధ కళాశాలల ఫిజికల్ ఎడ్యుకేషన్ అధ్యాపకుల జనరల్ బాడీ మీటింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విసి మాట్లాడారు. రిజిస్ట్రార్ ఎల్.సుమలత, ఒఎస్‌డి డి.కోటేశ్వరరావు, యుసిఇకె ప్రిన్సిపల్ ఎంహెచ్ఎం.కష్ణప్రసాద్ పాల్గొన్నారు.

వేలంపాట ద్వారా ఆదాయం

తాళ్లరేవు : శిథిల స్థితికి చేరుకున్న రెండు పాఠశాలలకు శుక్రవారం వేలం నిర్వహించారు. సుంకరపాలెం పంచాయతీలో పంచాయతీ కార్యదర్శి జ్యోతి సుధా అధ్యక్షతన వేలం నిర్వహించగా గ్రామానికి చెందిన నాగబత్తుల వెంకటేశ్వర్లు హెచ్చు పాట ద్వారా వేలం దక్కించుకున్నారు. మోడల్ స్కూల్‌కు వేలం నిర్వహించగా కొల్లు శ్రీనివాస్ రూ.91 వేలకు వేలం దక్కించుకున్నారు. సూపరింటెండెంట్ మోహన్ కృష్ణ, రెడ్డి బాబు, కార్యదర్శి నున్న శంకర నారాయణ, సురేష్ పాల్గొన్నారు.

డిగ్రీ కాలేజీలో తనిఖీ

ఏలేశ్వరం : ఏలేశ్వరం ప్రభుత్వ డిగ్రీ కాలేజ్‌ను ఆర్‌జెడి డాక్టర్ సి.కృష్ణ శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ డి.సునీత, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ప్రగడ ప్రయాగమూర్తి, సిబ్బంది కళాశాల రికార్డులు పూర్తిస్థాయిలో అందజేశారు. ఈ సందర్భంగా ఆర్‌జెడి మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణ విషయంలో రాజీ పడద్దని సూచించారు.

అర్హులందరికీ సంక్షేమం

ఉప్పలగుప్తం : సిఎం జగన్ పాలనలో అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందుతున్నాయని మంత్రి పినిపే విశ్వరూప్ తనయుడు డాక్టర్ శ్రీకాంత్ న్నారు. ఉప్పలగుప్తం పంచాయతీ పేరాయిచెరువులో శుక్రవారం నిర్వహించిన గడప..గడపకూ కార్యక్రమంలో శ్రీకాంత్ పాల్గొన్నారు. ఆయా కుటుంబాలకు కలిగిన లబ్ధిని వివరించారు. జెడ్‌పిటిసి సభ్యుడు గెడ్డం సంపదరావు, సర్పంచ్‌ల సమాఖ్య మండల అధ్యక్షుడు కడిమి చిన్నవరాజు, ఉప సర్పంచ్ మోకా శ్రీను, వైసిపి మండల అధ్యక్షుడు బద్రి బాబ్జి పాల్గొన్నారు.

In the Court of Honourable VI Addl. District Judge, Kakinada
A.S. No.24/2023

Between:
Penumalla Kameswari (Died) and Others ***...Appellants***
AND
Kanneedi Balarama Murthy and Others ***...Respondents***

TO: R-2: Kanneedi Papa, W/o. Balarama Murthy, Aged 61 Years, House Wife, Seetharamapuram, Tallarevu Mandal, Kakinada Dist.
R-5: Kanneedi Ravi Kumar, S/o. Balarama Murthy, Aged 31 Years, Agricultural Coolie, Seetharamapuram, Tallarevu Mandal, Kakinada Dist.

పై నెంబరు అప్పీలులో 2వ మరియు 5వ రెస్పాండెంట్లు అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపినను తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టు వారు మీ హాజరు నిమిత్తం **ది.18-10-2023వ తేదీకి వాయిదా వేసినారు. ఆరోజు ఉదయం గం॥ 10:30 ని॥లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గాని, మీ వకీలు ద్వారా గాని హాజరయ్యి మీయొక్క ఆక్షేపణలు తెలుపుకొనవలెను.** లేని ఎడల పై అప్పీలును మీ పరోక్షమున తీర్మానించబడును.

వింజమూరి వెంకటరావు
అడ్వకేట్, కాకినాడ.
సెల్: 98865 50610

దస్తావేజులు పోయినది

కాకినాడ జిల్లా, ఏలేశ్వరం మండలం, ఏలేశ్వరం నగర పంచాయతి, నీలిపేటకు చెందిన కొవ్వూరు వీరలక్ష్మికి చెందిన రిజిస్ట్రేషన్ నెం. 322 లో 72.22 చ॥గ॥ నివేశన స్థలంనకు దస్తావేజు నెం. 3710/2010, ది. 10-09-2023వ తేదీన ఏలేశ్వరం నుండి కాకినాడ ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా మార్గం మధ్యలో పడిపోయినది. ఎవరికైనా దొరికినచో ఈక్రింది అడ్రస్‌కి తెలియజేయగలరు.

కొవ్వూరి వీరలక్ష్మి
డో.నెం. 7-306/ఎ, నీలిపేట,
ఏలేశ్వరం మండలం, కాకినాడ జిల్లా
సెల్: 7569837378

ప్రకటన
మహారాజశ్రీ తణుకు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి Cum జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ఆఫ్ 1st క్లాస్ వారి కోర్టులో
O.S. No. 241/2021

బిట్వీన్:
శిరిగిన వెంకట రామారావు -వాది
మరియు
కొల్లంశెట్టి వెంకట దుర్గారావు -ప్రతివాది

పై నంబరు గల దావాను ప్రతివాది కొల్లంశెట్టి వెంకట దుర్గారావు, తండ్రి: బాలకృష్ణమూర్తి, మునిపల్లి (V), నిడదవోలు మండలం, తూర్పుగోదావరి జిల్లా అను మీపై శిరిగిన వెంకట రామారావు, S/o. వెంకట్రావు, వేలివెన్ను, ఉండ్రాజవరం మండలం, తూర్పు గోదావరి జిల్లా అను వారు పై కోర్టులో ప్రామిసరీ నోటు దావా దాఖలు చేసినారు. మీకు ఎన్నిమార్లు నోటీసులు పంపించినను తీసుకొనక కాలయాపన చేయుచున్నందు వలన ఈ పేపరు ప్రకటన ద్వారా మీకు నోటీసు జారీ నిమిత్తం వాయిదా **ది. 03-10-2023 కి వేసియున్నారు. ఆరోజు ఉదయం 10.30 నిమిషములకు** మీరు స్వయంగా గాని, వకీలు ద్వారా గాని హాజరు పడి మీ ఆక్షేపణలు తెలుపవచ్చును. లేని ఎడల మీ పరోక్షమందు దావా తీర్మానించబడునని తెలియజేయడమైనది.
(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)
వాయిదా తేది: 03-10-2023

స్థలం: తణుకు
తేది: 19-9-23
T.NEHRU, Advocate
Tanuku, Cell: 9441687559

యానాం వార్తలు

ఉరేసుకుని వ్యాపారి ఆత్మహత్య

ప్రజాశక్తి-యానాం

యానాం ప్రాంతంలో స్థానిక గోపాల్ నగర్ కి చెందిన కూరగాయల వ్యాపారి మాగాపు వీరభద్రరావు(55) గురువారం రాత్రి విష్ణాలయం వీధిలో ఉన్న తన కూరగాయల దుకాణంలో తాడుతో ఫ్యాన్‌కు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఆత్మహత్యకు గల కారణాలు తెలియాల్సి ఉంది.పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వికలాంగ విద్యార్థులకు సాయం

ప్రజాశక్తి-యానాం

ఉమా ఎడ్యుకేషనల్ అండ్ టెక్నికల్ సొసైటీ వికలాంగ ప్రత్యేక పాఠశాల విద్యార్థులకు సామాజిక బాధ్యతగా స్థానిక రీజెన్సీ జూనియర్ కళాశాల విద్యార్థులు రూ.10 వేలను అందించారని ప్రిన్సిపాల్ మార్తాండ ప్రసాద్ శుక్రవారం తెలిపారు. విద్యార్థుల్లో సేవాభావం పెంచేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. విద్యార్థులను రీజెన్సీ సంస్థల చైర్మన్ డాక్టర్ జిఎన్.నాయుడు అభినందించారు.

సాహితి పురస్కారానికి శిఖామణి ఎంపిక

ప్రజాశక్తి-యానాం

శిఖామణి

యానాంకు చెందిన ప్రముఖ కవి, విమర్శకుడు, కవిసంధ్య సంపాదకుడు డాక్టర్ శిఖామణి పాలకొల్లుకు చెందిన బుంగా లలితా మాధవరావు స్మారక సాహితీ పురస్కారానికి ఎంపికయ్యారు. ఈ మేరకు తమ తల్లిదండ్రుల పేరు మీద ఈ పురస్కారం ఏర్పాటు చేసినట్లు విశ్రాంత ఉపాధ్యాయిని బుంగా జెస్సికళ శుక్రవారం ప్రకటనలో పేర్కొన్నారు. ఈ నెల 24న పాలకొల్లులో జరిగే పురస్కార సభలో శిఖామణికి రూ.20వేల నగదు, జ్ఞాపికను అందజేయనున్నట్లు సమాఖ్య అధ్యక్షుడు పోలిశెట్టి శ్రీశ్రీ తెలిపారు. శిఖామణికి పలువురు అభినందనలు తెలిపారు.

మహారాజశ్రీ తూర్పుగోదావరి జిల్లా (ప్రస్తుతం డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా) ఆలమూరు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు నందు
O.S. No. 110/2022

Between:
బోనగిరి సత్యనారాయణ, S/o. చిన్న వెంకట్రాజు, హిందు, వయస్సు 48 సం॥లు, వ్యాపారం, R/o. Door No. 23-1-47, పెద్ద గొల్లపుంత, మండపేట, మండపేట మండలం, తూర్పుగోదావరి జిల్లా (ప్రస్తుతం డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా) ఆలమూరు J.C.J.C. -వాది
మరియు
వెదురుపర్తి లింగరాజు, S/o. రామచంద్రమూర్తి, హిందు, వయస్సు 46 సం॥లు, వ్యాపారం, R/o. Door No. 9-2-37, రథం వీధి, మండపేట మండపేట మండలం, తూర్పుగోదావరి జిల్లా, (ప్రస్తుతం డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా), ఆలమూరు J.C.J.C. -ప్రతివాది

పై దావా నందు ప్రతివాది అయిన మీ నుండి తనకు రావలసిన ప్రాంసరీ నోటు బాకీ మింజువలె అసలు, వడ్డీ మరియు ఖర్చులతో సహా మీ నుండి ఇప్పించమని పై శ్రీ కోర్టు వారిని కోరుచూ వాది పై నెంబరు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో గాని, శ్రీ కోర్టు వారు దావా నోటీసులు ఎన్నిమార్లు మీకు పంపించినప్పటికినీ మీరు ఉద్దేశ్యపూర్వకముగా తీసుకొనక కాలయాపన చేయుచుండుటచే శ్రీ కోర్టు వారు ప్రతివాది అయిన మీకు ఈ ప్రకటన ద్వారా సదరు పై దావా వాయిదా తెలియజేయమని ఆర్డరు వేసియున్నారు. కావున పై దావా నందు ప్రతివాది అయిన మీ హాజరు నిమిత్తం ది. 05-10-2023వ తేదీకి పై శ్రీ కోర్టు వారి నందు వాయిదా వున్నది అని ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయడమైనది. కావున మీరు సదరు వాయిదా రోజు అయిన **ది. 05-10-2023వ తేదీన ఉదయం 10.30 గం॥ని॥లకు** మీరు స్వయంగా గాని లేదా మీ అడ్వకేట్ గారి ద్వారా గాని పై శ్రీ కోర్టు వారి ఎదుట హాజరై మీకు ఏమైన అభ్యంతరములు, ఆక్షేపణలు ఉన్న యెడల శ్రీ కోర్టు వారికి తెలియజేసుకొనవలసినదిగా తెలియజేయడమైనది. లేకున్నచో మీ పరోక్షమున శ్రీ కోర్టు వారు తీర్మానింతురని ఇందుమూలముగా తెలియజేయడమైనది.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ననుసరించి)

శ్రీ మేడపాటి రవి షణ్ముఖరెడ్డి
శ్రీ గొలుగూరి బుల్లిరెడ్డి
రాజమహేంద్రవరం అడ్వకేట్స్
ది.22-09-2023 అనపర్తి

దావా నోటీసు
మహారాజశ్రీ తూర్పుగోదావరి జిల్లా (ప్రస్తుతం డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా) ఆలమూరు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు నందు
O.S. No. 20/2022

Between:
గుణ్ణం సూర్యకుమారి, W/o. రామకృష్ణ, హిందు, వయస్సు 38 సం॥లు, గృహిణి, R/o. Door No. 14-105, దుర్గమ్మ గుడి వీధి, ఏడిద కొత్తూరు గ్రామం, మండపేట మండలం, తూర్పుగోదావరి జిల్లా (ప్రస్తుతం డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా) ఆలమూరు J.C.J.C. -వాది
మరియు
చిగిలిపల్లి పైడినాయుడు, S/o. చిగిలిపల్లి పోతినాయుడు, హిందు, వయస్సు 58 సం॥లు, వ్యాపారం, R/o. Door No. 5-9-29, ఆంధ్రాబ్యాంకు వీధి, తర్వాణిపేట, మండపేట మండపేట మండలం, తూర్పుగోదావరి జిల్లా, (ప్రస్తుతం డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా), ఆలమూరు J.C.J.C. -ప్రతివాది

పై దావా నందు ప్రతివాది అయిన మీ నుండి తనకు రావలసిన తనఖా బాకీ మింజువలె అసలు, వడ్డీ మరియు ఖర్చులతో సహా మీ నుండి ఇప్పించమని పై శ్రీ కోర్టు వారిని కోరుచూ వాది పై నెంబరు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో గాని, శ్రీ కోర్టు వారు దావా నోటీసులు ఎన్నిమార్లు మీకు పంపించినప్పటికినీ మీరు ఉద్దేశ్యపూర్వకముగా తీసుకొనక కాలయాపన చేయుచుండుటచే శ్రీ కోర్టు వారు ప్రతివాది అయిన మీకు ఈ ప్రకటన ద్వారా సదరు పై దావా వాయిదా తెలియజేయమని ఆర్డరు వేసియున్నారు. కావున పై దావా నందు ప్రతివాది అయిన మీ హాజరు నిమిత్తం ది. 16-10-2023వ తేదీకి పై శ్రీ కోర్టు వారి నందు వాయిదా వున్నది అని ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయడమైనది. కావున మీరు సదరు వాయిదా రోజు అయిన **ది. 16-10-2023వ తేదీన ఉదయం 10.30 గం॥ని॥లకు** మీరు స్వయంగా గాని లేదా మీ అడ్వకేట్ గారి ద్వారా గాని పై శ్రీ కోర్టు వారి ఎదుట హాజరై మీకు ఏమైన అభ్యంతరములు, ఆక్షేపణలు ఉన్న యెడల శ్రీ కోర్టు వారికి తెలియజేసుకొనవలసినదిగా తెలియజేయడమైనది. లేకున్నచో మీ పరోక్షమున శ్రీ కోర్టు వారు తీర్మానింతురని ఇందుమూలముగా తెలియజేయడమైనది.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ననుసరించి)

శ్రీ మేడపాటి రవి షణ్ముఖరెడ్డి
శ్రీ గొలుగూరి బుల్లిరెడ్డి
రాజమహేంద్రవరం అడ్వకేట్స్
ది.22-09-2023 అనపర్తి

మహారాజశ్రీ తూర్పుగోదావరి జిల్లా (ప్రస్తుతం డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా) ఆలమూరు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు నందు
O.S. No. 254/2022

Between:
నేరెళ్ళ వెంకట రంగయ్య గుప్తా, S/o. చిన్న వెంకట సుబ్బయ్య, హిందు, వయస్సు 67 సం॥లు, వ్యాపారం, R/o. Door No. 74-11-10, ప్రకాశ్ నగర్, రాజమండ్రి, తూర్పుగోదావరి జిల్లా, రాజమండ్రి J.C.J.C. -వాది
మరియు
బల్లా సోమరాజు, S/o. మల్లేశ్వరరావు, హిందు, వయస్సు 40 సం॥లు, వ్యాపారం, R/o. Door No. 14-9-2, పాటిమీద, సూర్యారావుపేట, మండపేట, మండపేట మండలం, తూర్పుగోదావరి జిల్లా, (ప్రస్తుతం డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా), ఆలమూరు J.C.J.C. -ప్రతివాది

పై దావా నందు ప్రతివాది అయిన మీ నుండి తనకు రావలసిన ప్రాంసరీ నోటు బాకీ మింజువలె అసలు, వడ్డీ మరియు ఖర్చులతో సహా మీ నుండి ఇప్పించమని పై శ్రీ కోర్టు వారిని కోరుచూ వాది పై నెంబరు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో గాని, శ్రీ కోర్టు వారు దావా నోటీసులు ఎన్నిమార్లు మీకు పంపించినప్పటికినీ మీరు ఉద్దేశ్యపూర్వకముగా తీసుకొనక కాలయాపన చేయుచుండుటచే శ్రీ కోర్టు వారు ప్రతివాది అయిన మీకు ఈ ప్రకటన ద్వారా సదరు పై దావా వాయిదా తెలియజేయమని ఆర్డరు వేసియున్నారు. కావున పై దావా నందు ప్రతివాది అయిన మీ హాజరు నిమిత్తం ది. 27-09-2023వ తేదీకి పై శ్రీ కోర్టు వారి నందు వాయిదా వున్నది అని ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయడమైనది. కావున మీరు సదరు వాయిదా రోజు అయిన **ది. 27-09-2023వ తేదీన ఉదయం 10.30 గం॥ని॥లకు** మీరు స్వయంగా గాని లేదా మీ అడ్వకేట్ గారి ద్వారా గాని పై శ్రీ కోర్టు వారి ఎదుట హాజరై మీకు ఏమైన అభ్యంతరములు, ఆక్షేపణలు ఉన్న యెడల శ్రీ కోర్టు వారికి తెలియజేసుకొనవలసినదిగా తెలియజేయడమైనది. లేకున్నచో మీ పరోక్షమున శ్రీ కోర్టు వారు తీర్మానింతురని ఇందుమూలముగా తెలియజేయడమైనది.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ననుసరించి)

శ్రీ మేడపాటి రవి షణ్ముఖరెడ్డి
శ్రీ గొలుగూరి బుల్లిరెడ్డి
రాజమహేంద్రవరం అడ్వకేట్స్
ది.22-09-2023 అనపర్తి

దావా నోటీసు
మహారాజశ్రీ తూర్పుగోదావరి జిల్లా (ప్రస్తుతం డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా) ఆలమూరు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు నందు
O.S. No. 111/2022

Between:
బోనగిరి నాగ కుమార్, S/o. చిన్న వెంకట్రాజు, హిందు, వయస్సు 45 సం॥లు, వ్యాపారం, R/o. Door No. 23-1-47, పెద్ద గొల్లపుంత, మండపేట, మండపేట మండలం, తూర్పుగోదావరి జిల్లా (ప్రస్తుతం డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా) ఆలమూరు J.C.J.C. -వాది
మరియు
వెదురుపర్తి లింగరాజు, S/o. రామచంద్రమూర్తి, హిందు, వయస్సు 46 సం॥లు, వ్యాపారం, R/o. Door No. 9-2-37, రథం వీధి, మండపేట మండపేట మండలం, తూర్పుగోదావరి జిల్లా, (ప్రస్తుతం డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా), ఆలమూరు J.C.J.C. -ప్రతివాది

పై దావా నందు ప్రతివాది అయిన మీ నుండి తనకు రావలసిన ప్రాంసరీ నోటు బాకీ మింజువలె అసలు, వడ్డీ మరియు ఖర్చులతో సహా మీ నుండి ఇప్పించమని పై శ్రీ కోర్టు వారిని కోరుచూ వాది పై నెంబరు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో గాని, శ్రీ కోర్టు వారు దావా నోటీసులు ఎన్నిమార్లు మీకు పంపించినప్పటికినీ మీరు ఉద్దేశ్యపూర్వకముగా తీసుకొనక కాలయాపన చేయుచుండుటచే శ్రీ కోర్టు వారు ప్రతివాది అయిన మీకు ఈ ప్రకటన ద్వారా సదరు పై దావా వాయిదా తెలియజేయమని ఆర్డరు వేసియున్నారు. కావున పై దావా నందు ప్రతివాది అయిన మీ హాజరు నిమిత్తం ది. 05-10-2023వ తేదీకి పై శ్రీ కోర్టు వారి నందు వాయిదా వున్నది అని ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయడమైనది. కావున మీరు సదరు వాయిదా రోజు అయిన **ది. 05-10-2023వ తేదీన ఉదయం 10.30 గం॥ని॥లకు** మీరు స్వయంగా గాని లేదా మీ అడ్వకేట్ గారి ద్వారా గాని పై శ్రీ కోర్టు వారి ఎదుట హాజరై మీకు ఏమైన అభ్యంతరములు, ఆక్షేపణలు ఉన్న యెడల శ్రీ కోర్టు వారికి తెలియజేసుకొనవలసినదిగా తెలియజేయడమైనది. లేకున్నచో మీ పరోక్షమున శ్రీ కోర్టు వారు తీర్మానింతురని ఇందుమూలముగా తెలియజేయడమైనది.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ననుసరించి)

శ్రీ మేడపాటి రవి షణ్ముఖరెడ్డి
శ్రీ గొలుగూరి బుల్లిరెడ్డి
రాజమహేంద్రవరం అడ్వకేట్స్
ది.22-09-2023 అనపర్తి

మహారాజశ్రీ తూర్పుగోదావరి జిల్లా (ప్రస్తుతం డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా) ఆలమూరు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు నందు
O.S. No. 255/2022

Between:
బల్లా సత్యనారాయణ, S/o. వెంకటేశ్వరరావు, హిందు, వయస్సు 53 సం॥లు, వ్యాపారం, R/o. Door No. 86-24/1, మంతెన గార్డెన్స్, వి.యల్.పురం, రాజమండ్రి, తూర్పుగోదావరి జిల్లా, రాజమండ్రి J.C.J.C. -వాది
మరియు
బల్లా సోమరాజు, S/o. మల్లేశ్వరరావు అనే మల్లిఖార్జునరావు, హిందు, వయస్సు 40 సం॥లు, వ్యాపారం, R/o. Door No. 14-9-2, పాటిమీద, సూర్యారావుపేట, మండపేట మండపేట మండలం, తూర్పుగోదావరి జిల్లా, (ప్రస్తుతం డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా), ఆలమూరు J.C.J.C. -ప్రతివాది

పై దావా నందు ప్రతివాది అయిన మీ నుండి తనకు రావలసిన ప్రాంసరీ నోటు బాకీ మింజువలె అసలు, వడ్డీ మరియు ఖర్చులతో సహా మీ నుండి ఇప్పించమని పై శ్రీ కోర్టు వారిని కోరుచూ వాది పై నెంబరు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో గాని, శ్రీ కోర్టు వారు దావా నోటీసులు ఎన్నిమార్లు మీకు పంపించినప్పటికినీ మీరు ఉద్దేశ్యపూర్వకముగా తీసుకొనక కాలయాపన చేయుచుండుటచే శ్రీ కోర్టు వారు ప్రతివాది అయిన మీకు ఈ ప్రకటన ద్వారా సదరు పై దావా వాయిదా తెలియజేయమని ఆర్డరు వేసియున్నారు. కావున పై దావా నందు ప్రతివాది అయిన మీ హాజరు నిమిత్తం ది. 30-10-2023వ తేదీకి పై శ్రీ కోర్టు వారి నందు వాయిదా వున్నది అని ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయడమైనది. కావున మీరు సదరు వాయిదా రోజు అయిన **ది. 30-10-2023వ తేదీన ఉదయం 10.30 గం॥ని॥లకు** మీరు స్వయంగా గాని లేదా మీ అడ్వకేట్ గారి ద్వారా గాని పై శ్రీ కోర్టు వారి ఎదుట హాజరై మీకు ఏమైన అభ్యంతరములు, ఆక్షేపణలు ఉన్న యెడల శ్రీ కోర్టు వారికి తెలియజేసుకొనవలసినదిగా తెలియజేయడమైనది. లేకున్నచో మీ పరోక్షమున శ్రీ కోర్టు వారు తీర్మానింతురని ఇందుమూలముగా తెలియజేయడమైనది.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ననుసరించి)

శ్రీ మేడపాటి రవి షణ్ముఖరెడ్డి
శ్రీ గొలుగూరి బుల్లిరెడ్డి
రాజమహేంద్రవరం అడ్వకేట్స్
ది.22-09-2023 అనపర్తి